నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 22, జనవరి 2024 పేజీలు - 8

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

★ ప్రతి గ్రామములో గ్రామసభ ద్వార 100 ఇండ్లు మంజూరు

★ ట్రిబుల్ ఆర్ తెలంగాణకు మరోక మణిహారం

★ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందించాల్సిన భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్టేట్ చాంబర్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా ఆదనపు కలెక్టర్ ఎ.హాస్కరరావు, జిల్లా స్దానిక సంస్దల ఆదనపు కలెక్టర్ జి.విరారెడ్డి, రోడ్లు భవనాలు,పంచాయితిరాజ్ శాఖల ఇంజనీర్లతో కలసి రాయగిరి వద్ద ఉన్న 10 ఎకరాల స్దలంలో నిర్మాణం చెపట్టే మల్టీపర్పస్ స్టేడియం, యాదాద్రి పుణ్యక్షేత్రంను సందర్శించే యాత్రీకులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ తీసుకునే చర్యల పైన సమీక్షించారు.33కోట్ల50లక్షలతో చేపట్టే మల్టీపర్పస్ స్టేడియంనకు సంబందించి,నిర్మాణాలకు సంబందించిన డిపిఆర్ నాలుగు రోజులలో పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు. ఆనంతరం మిగతా 2లో

నల్గొండ జిల్లా

# బీజేపి అధ్యక్షునిగా నాగం వర్షిత్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ బీజేపీ పార్లమెంట్ ఇంచార్జి, నూతన బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బీజేపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వర్షిత్ రెడ్డికి బీజేపీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా బీజేపీ బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యువ నాయకత్వంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేకున్నా నా లాంటి సామాన్యునికి బీజేపీ గొప్ప అవకాశం ఇచ్చింది. కెసిఆర్ తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేశారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

# యాదాద్రీశుని సేవలో కేంద్రమంత్రి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి ఆర్కెసింగ్ వారికి మొదటగా ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు స్వాగతం పలికినారు. ప్రధాన ఆలయంలో స్వయంభువుల దర్శనం అనంతరం ఆలయంలో జరుగుతున్న లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. ప్రత్యేక వేద ఆశీర్వచన మండపంలో ప్రత్యేక ఆశీర్వచనం చేసిన అలయ అర్చకులు. స్వామివారి ప్రసాదం అందించిన ఆలయ ఈఓ రామకృష్ణ రావు దర్శనం తదుపరి వీఐపీల విజిటర్స్ బుక్‌లో సంతకం చేశారు.



# పుడమి రత్న విశిష్ట సేవా పురస్కారం అందుకున్న బొమ్మరబోయిన కేశవులు

నల్లగొండ జిల్లా బ్యూరో



పుడమి సాహితీ వేదిక తెలంగాణ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మర బోయిన కేశవులు కు సామాజిక సేవా రంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల పుడమి రత్న విశిష్ట సేవా పురస్కారం-2023 ను అందుకున్నారు. ఆదివారం పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ లోని పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అకాడమీ తారకరామారావు సతీమణి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా అవార్డ్‌ను అందుకున్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా. బొమ్మర బోయిన కేశవులు సామాజిక సేవారంగంలో చేసిన సేవలకు గాను పుడమి రత్న అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. డా. బొమ్మరబోయిన కేవశులు సామచార హక్కు పరిరక్షణ సమితితీ 2009 లో ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టం తో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు పై అవగాహన కల్పించడం, సమాచార హక్కు పరిరక్షణ సమితికి అనుబంధంగా 2014 లో ఎలక్షన్ వాచ్ కమిటీ ఏర్పాటు చేసి జాతీయ చైర్మన్‌గా వ్యవహరిస్తూ ఎన్నికలలో ఓటర్ చైతన్య కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు గుర్తిస్తూ డా.బొమ్మరబోయిన కేశవులుకు ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డా.బొమ్మర బోయిన కేశవులు మాట్లాడుతూ పుడమి సాహితీ సంస్థ తను చేసిన సామాజిక సేవలను గుర్తించి పుడమి రత్న అవార్డు అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చిలుముల బాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డ్‌తో రానున్న కాలంలో తమ సంస్థ ద్వారా విస్తృతంగా ఓటర్ చైతన్యం, సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. పుడమి సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిలుముల బాలరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కొల్లేటి ప్రభాకర్, బర్రెలక్క అలియాస్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత
- పేదలకు అండగా అభయహస్తం
- స్థానిక సంస్థలను బలోపేతం
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజా ప్రభుత్వం సమపాలన అందిస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మం త్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నా రు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతల పాలెం, మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు గ్రామ పంచాయితీలు, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో సమపాలన అందిస్తుందని గత పాలకుల వివక్షత వలన స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యం చెందాయని

# సాలార్ జంగ్ మీర్ తురబ్ అలీఖాన్ 195వ జయంతి

## పాల్గొన్న మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ముస్లిం మైనారిటీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో బహదుర్ ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సాలార్ జంగ్ మీర్ తురబ్ అలీఖాన్ 195వ జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం హయాంలో హైదరాబాద్ ప్రధానమంత్రిగా పని చేసి అనేక సంస్కరణాలతో రెవిన్యూ శాఖకి ఒక రూపం తెచ్చాడని అలాగే జిల్లా బంధీ రూపొందించి భూ రికార్డులు లేని రాజ్యంలో భూ రికార్డులకి రూపకల్పన చేసి అన్ని గ్రామాల్లో భూముల సర్వే చేసి భూ రికార్డులు రూపొందించడని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు మాతంగి సత్యనారాయణ, అమీర్, బషీరొద్దీన్, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబెర్స్ నజీర్, అజాం, రియాజ్, మహమ్మద్, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## మునుగోడు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి ఆని మునుగోడు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ కోసం నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీని ఏకతాటి మీదికి తీసుకు వచ్చరాన్నారు. వారి ఆధ్వర్యంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక సీటు మినహా మొత్తం కాంగ్రెస్ పార్టీ విజయం పతాకం ఎగరవెయ్యడం జరిగింది అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోమటి రెడ్డి బ్రదర్స్ నల్లగొండలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చేసి వాటిని బలోపేతం చేశారన్నారు. బ్రాహ్మణ వెల్లములకు ఉదయ సముద్రం తెచ్చిన ఘనత వారిదే అన్నారు. మునుగోడు నుండి నల్గొండ రోడ్డుకు, చిట్యాల రోడ్డుకు రోడ్డు డ్యాములు వేయించిన ఘనత వారిదే అని కొనియాడారు. అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు వారి సొంత ఖర్చులతో ఆదుకొని ప్రజలను మన్నలను పొందరాన్నరు. 2023 ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిచిన రాజగోపాల్ రెడ్డికి రెండవ విడత మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని మునుగోడుకు అధిక నిధులు కేటాయించి వెనకబడ్డ మునుగోడును అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ అధిష్టాన్ని ప్రభుత్వాన్ని కోరారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

*(మొదటిపేజీ తరువాయి)*

పలుచోట్ల జిపి భవనాలు, అంగన్వాడీ భవనాలు నిర్మించలేదని, హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 20 గ్రామాలలో జాతీయ సంస్థ అయిన పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ.5 కోట్ల నిధులు మంజూరు అనంతరం నిర్మాణాలు చేపట్టి ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని అలాగే స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లిఫ్టులు, బ్రిడ్జ్‌లు, సబ్ స్టేషన్లు, ఇండ్లు అందించామని అన్నారు. అంతకుముందు మట్టంపల్లి మండలంలోని కాల్వ పల్లి, దోనబండ, కొత్తతండాలో రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ, రూ.25 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయితీ భవనాలు పాప్రంభించారు. అంగన్వాడీ కేంద్రానికి మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యార్థం కొరకు రూ.1.50, అలాగే సి.సి.రోడ్లు నిమిత్తము జి.పికి రూ.3 లక్షల 50 వేలు మంజూరు చేశారు. అమరవరం లిఫ్టును 15 రోజుల్లో మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. లాలితండాలో జి.పిని ప్రారంబించి కాంపౌండ్ వాల్ కి రూ.5 లక్షలను ఆ శాఖ కమిషనర్‌తో చరవాణి ద్వారా మాట్లాడి నిధులు మంజూరు చేయాలని సూచించారు. గత పాలకుల పాలనలో గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించక సర్పంచులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పసిపిల్లలకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. మేళ్లచెరువు, వేపల మాధవరంలో జిపిని అలాగే చింతలపాలెం మండలం రేపల్లె, ఎర్ర గుంట తండలలో జి.పి భవన్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, డిడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డిఎస్‌ఓ మోహన్ బాబు, కోదాడ డిఎస్పి ప్రకాశ్ యాదవ్, పంచాయితీ రాజ్‌ఎస్సీ, ఈ ఈ ,డి ఈ, వివిధ మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పెరాలసిస్ పేషంట్‌కు వీల్ చైర్ అందజేత



తిప్పర్తి, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలం శిలార్మియగూడెం గ్రామానికి చెందిన మహేశ్వరపు రేణుకమ్మ గత మూడు సంవత్సరాలుగా పక్షవాతంలో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో జీవాస్తున్నారు. డిసిసి ఉపాధ్యక్షులు చింత కుంట్ల రవీందర్ రెడ్డి మహేశ్వరపు రేణుకమ్మకు స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా వీల్ చైర్ చక్రాల బండి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లొడంగి వెంకటేశ్వర్లు, గోవర్ధన్, ఇంజమూరి వెంకన్న, బండి సంజీవ, రాయి నాగరాజు, కొత్తపల్లి సైదులు,మహేశ్వరపు అశోక్ పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*(మొదటిపేజీ తరువాయి)*

మీడియాతో మాటలాడుతు సౌత్ ఇండియాలో ఎక్కడ లేని విధంగా భువనగిరిలో మోడల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తామని,రెండు నెలలో టెండర్ పనులు పూర్తి చేసి పనులు ప్రారంబిస్తామని మంత్రి తెల్పారు.నేషనల్ లేవల్ లో ఏ పోటీలు జరిగిన హైద్రాబాద్ దగ్గరలో ఇక్కడ నిర్వహించే విధంగా అబివృద్ధి చేస్తామని తెల్పారు.భువనగిరి ఖిల్లాకు సంబందించి రోప్ వే పనులు కూడ రెండు మాసాలలో టెండర్ పనులు పూర్తి చేసుకుని భువనగిరి ఖిల్లాను ఒక టూరిజం స్పాట్‌గా చేయాలని, కేంద్రం నిధులు సరిపోకపోతే రాష్ట్ర నిధులు వాడుకుంటామని ,ప్రస్తుతం 100కోట్లు నిధులు విడుదల అయినాయని తెల్పారు.ఎయిమ్స్‌లో వసతులు పెంచడంలో భాగంగా రెండు టవర్స్ పనులు వేగంగా జరుగుతున్నాయని,వసతులు పెంచుకుంటామని తెల్పారు. ధర్మారెడ్డి కాలువ,బునాదిగాని కాలువ,బస్వాపూర్, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబందించిన రైతుల ఆందోళనలను పరిష్కరిస్తామని,అర్ అండ్ అర్ ప్యాకేజీలో 18 సంవత్సరాలు నిండిన వారిని కూడ చేర్చినామని తెల్పారు. యాదగిరిగుట్టలో ఎవరికి ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని వసతుల కల్పనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని అహ్వానించి తగిన చర్యలు తీసుకుంటామని తెల్పారు.కొలనుపాకలో 15కోట్లతో అర్‌అండఅర్ నిధులతో బ్రిడ్జీతో పాటు జైన్ దేవాలయం దాటే వరకు రోడ్లు వెడ్పు చేస్తామని,కొత్త రోడ్డు వేస్తామని,కొలను పాక సెంటర్ నుండి జైన్ దేవాలయం వరకు సెంటర్‌లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తామని తెల్పారు.ఈనెల 24న బ్రిడ్జి పనులకు శంకుస్ధాపన చేస్తామని తెల్పారు.కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చి 40 రోజులు అయిన ప్రజలకు మంచి పాలనను అందిస్తామని తెల్పారు.తెలంగాణను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెల్పారు.ప్రతి రోజు రాష్ట్రంలో మహిళలు 30నుండి 35లక్షల మంది బసులలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెల్పారు.వైద్య ఖర్చుల కింద 10లక్షలు కేటాయించడం జరిగినదని తెల్పారు. మిగిలిన నాలుగు గ్యారంటి పథకాలను దశల వారిగా అమలు చేయడం జరుగుతుందని తెల్పారు.ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయడం తప్పకుండ తీరుతామని, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను రానున్న రోజులలో అమలు చేయడం జరుగుతుందని తెల్పారు.గ్రామ సభల ద్వార ప్రతి గ్రామానికి 100 ఇండ్లు ఇస్తామని,త్రిబుల్ ఆర్ ద్వార తెలంగాణకు మరోక మణిహరంగా ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో ఆడిషనల్ డిసిపి శివరాంరెడ్డి, ఆర్డివో అమరేందర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

# పాస్టర్ వంటెపాక మోషే కుటుంబ సభ్యులను ఓదార్చిన పాస్టర్స్

## బిషప్ దుర్గం ప్రభాకర్ ఉమ్మడి జిల్లా నల్లగొండ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ పట్టణం నందు జీసెస్ పవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు వంటెపాక మోషే గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. వారి పార్ధివ దేహానికి బిషప్ పూలమాల వేసినారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మంచి దైవజనుని కోల్పోయామని వారి మరణం కుటుంబానికి, సంఘానికి, క్రైస్తవ సమాజానికి తీరని లోటని అన్నారు. తనకు భార్య తో పాటు ఇద్దరు కుమార్తెలు వున్నారని, వారిని చూస్తే గుండె తరుముకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాస్టర్స్, క్రైస్తవులు, బంధువుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాంసన్, గిద్యోన్, వేముల హనోక్, మర్రి రాజు, నకిరేకల్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు జిల్లా శాంతకుమార్, తీగల జాన్సన్, జిల్లా సుదర్శన్, చింత మనిషే, చింత సుధాకర్, చింత స్టీఫెన్, పోలేపల్లి మార్క్ చేగువీర, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముల వారి అక్షింతల పంపిణీ



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః అయోధ్య శ్రీరామ జన్మభూమి నుండి అక్షింత లు మన గ్రామానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు అన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను హాలవత్ తండాలో ఉన్న ఉదయ్ హనుమాన్ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ఆధ్వర్యంలో జైశ్రీ రామ్ నామ స్మరణతో గ్రామంలోని ఇంటింటికి అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు మంగళ హారతులతో రామ భక్తుల కీర్తనలతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలుతో శోభాయాత్ర, ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అనేది హిందువులు చిరకాల స్వప్నమన్నారు. నేడు ఈ కళ ఎన్నో పోరాటాలు, త్యాగాలు జరిగాయని, అయోధ్యలో నేడు భవ్య రామ మందిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రాణ ప్రతిష్టతో అయోధ్య రాముడు కొలువు తీరుతున్న ఆరోజున ప్రతి హిందువు పండుగలా నిర్వహించు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా అక్షింతలను దేవుని పూజా మందిరంలో పెట్టకొని, మన ఇంట్లో తయారు చేసుకున్న అక్షింతలకు అయోధ్య నుండి వచ్చిన వాటిని కలుపుకొని శుభకార్యాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, దేవుల, శంకర్, లచ్చు, సంతోష్, గిరి, వెంకటేష్, నాగు, గణేష్, బాలు, మనోజ్ పాల్గొన్నారు.

**నడిగూడేం :** మండలంలోని బృందావన పురంలో గల అభయాంజ నేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు అయోధ్యలో రామాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం సంధర్బంగా గ్రామంలొ ఇంటింటికి అక్షింతలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.



## కారు ఢీ ముగ్గురికి తీవ్రగాయాలు





మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సాయిబాబా ఆలయం సమీపాన కారు అతివేగంతో ఆరు బయట కూర్చున్న మహిళపై దూసుకొచ్చింది. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం ఎం.చందు అనే యువకుడు మద్యం మత్తులో కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ తమ ఇంటి ముందు కూర్చున్న నకిరేకంటి గీత, బాలెంల యాదమ్మ, సుక్క రిషి మీదికి దూసుకెళ్లడంతో గీతకు రెండు కాళ్లకు, యాదమ్మకు నడుములకు, రిషికి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన చందుపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఈ సందర్భంలో కోరారు.

## మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలి ఏఐవైఎఫ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కలసి లోతుకుంట స్టేజి నుండి మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఆటోల ప్రయాణం చేయడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నందున ఎమ్మెల్యేని తక్షణమే సిసి రోడ్ ఏర్పాటు చేయాలని, అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలలో అండర్ డ్రైనేజీ సమస్య, ఆ స్కూలుకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేయించి ప్రహరీ గోడ నిర్మాణాము చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, మేడి దేవేందర్, మచ్చ లక్ష్మీనారాయణ, బోడిగే సుదర్శన్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యను నా దృష్టికి తీసుకు వచ్చినందుకు సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తానని ఏ అఖిల భారత యువజన సమాఖ్య నాయకులకు హామీ ఇచ్చినారు.

## నేడు పలువురు ఎమ్మెల్యేలు రాక



### సర్పంచ్ బొల్లెపెల్లి అశోక్

నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు మండల పరిధిలోని బికు మళ్ళ గ్రామంలోనీ రామాలయంలో అయోధ్య రామమందిరంలో నిర్వహించే బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించే సహస్ర అర్చనల కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని స్థానిక సర్పంచ్ బొల్లెపల్లి అశోక్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రామాలయంలో నిర్వహించే ఈ ప్రత్యేక పూజలకు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర నాయకులను కలిసిన పిఏసిఎస్ చైర్మన్





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్, పెదనె మిల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేశ్ముఖ్ జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, జెన్నారెడ్డి వివేక్ రెడ్డిలను పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ఆదివారం వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారి నియామకానికి సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు కాసోజు మదనాచారి, పసుల వెంకన్న, నాయకులు గుర్రం వెంకన్న, కాసోజు మధు చారి, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - చౌటుప్పల్ సిఐ ఎస్.దేవేందర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రం, చుట్టుపక్కల గ్రామాలలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించడం చట్ట విరుద్ధమని, బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ సిఐ దేవేందర్ హెచ్చరించారు. రాచకొండ సిపి సుధీర్ బాబు, చౌటుప్పల్ ఏసిపి వై మొగిలయ్య ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో ఆదివారం బెల్ట్ షాపులు నిర్వాహితులతో సీఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది వారితో మాట్లాడి బెల్టు షాపులు నిర్వహించడం మానివేయాలని హెచ్చరించారు. చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యం బెల్టు షాపులను నిర్వహించడం చట్టరీత్యా నేరం అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. గతంలో మద్యం బెల్టు షాపులు నిర్వహించి కేసులు నమోదు కాబడి ఎమ్మార్వో దగ్గర బైండోవరైన వారు మరలా మద్యం బెల్టు షాపులు నిర్వహించిన ఎడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి దగ్గర నుండి బాండోవర్ అమౌంట్ ఫోర్ ఫీట్ చేయబడుతుందని సీఐ దేవేందర్ హెచ్చరించారు. చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యం బెల్టు షాపులు నిర్వహించిన ఎడల చౌటుప్పల్ పోలీస్ వారికి లేదా డయల్ 100 కుఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో బెల్టు షాపుల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలోని ఇరిగేషన్ పైన యాదాద్రి భువనగిరి జిల్లా,నల్గొండ జిల్లా ఇరిగేషన్ అధికారులతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూసి పరివాహ ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి కాలువ, బునాది గాని కాలువ, పిలాయిపల్లి కాలువల సమస్యలు వాటి పరిష్కార మార్గాలపైన సుదీర్ఘంగా చర్చ జరిపారు. నల్గొండ జిల్లా పరిధిలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు లైన శివన్నగూడెం (చర్లగూడెం), కిష్టరాంపల్లి (లక్ష్మణపురం) ప్రాజెక్టుల పనులు ఎలా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వసితులకు సరైన పరిహారం అందిందా ఇంకా ఏమైనా పెండింగ్ ఉందా అని ఆరా తీశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన విషయాలపై సమగ్రంగా సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లాలకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గ సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య అధ్యక్షతన నూతన కార్యవర్గ సమావేశంను ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌడ సంఘంకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, బొంగు జంగయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, ప్రధాన కార్యదర్శి తూర్పునూరు వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు చేవాగొని వెంకటేశం గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బోడిగే బాలకృష్ణ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్, ఉప్కాగుల శ్రీశైలం గౌడ్, చెరకు లింగస్వామి గౌడ్, చెరకు సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీకి కేబినెట్ హోదా కల్పించడం పట్ల హర్షం

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఇస్లాం మతానికి చెందిన షబ్బీర్ అలీకి కేబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా నియమించడం పట్ల స్థానిక ఇస్లాం మత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఇస్లాం మతస్తులకు సబ్-ప్లాన్ అమలుచేయాలని కోరారు. ఇస్లాం మత నాయకులు బాజాన్, ఎస్ దాని, హస్నా, జహీర్, బాబా అలీ, షమ్మీ, ఇమ్రాన్, రహీం, మోహన్ రావు పాల్గొన్నారు.

సూర్య



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి

# గ్రామ ప్రజల అందరి తరపున ధన్యవాదములు



### భాను బొజ్జ

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ : రాయగిరి ఆర్‌ఆర్‌ఆర్ భూ రైతులకు అలైన్మెంట్ మారుస్తాను అని క చ్చితమైన మాటతో మా గ్రామ ప్రజలకు పెద్ద పండుగ లాంటి వార్త అని మాట ఇచ్చినందుకు మంత్రికి పాదాభివందనం అని రాయగిరి కాంగ్రెస్ నాయకుడు బొజ్జ భానుచందర్ అన్నారు. గతంలో మా రాయగిరి అనేక సార్లు భూమి కోల్పోయిన విషయం తెలిసిందే ఆ భూములు కోల్పోతే ఆత్మహత్యలు తప్ప ఇంకా ఏమీ లేదు అనుకున్న తరుణంలో ప్రభుత్వం మారడం దేవుడిలాగా మంత్రి గారు అలైన్మెంట్ మార్చడం రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ  బాగుపడదు  అని నిరూపణ అయ్యింది అన్నారు. గత ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ఉద్యమ సమయంలో అనేక ఇబ్బందులు పెట్టి, లాటీ దెబ్బలు, రైతులకు బేడీలు ఇంకా అనేక  ఇబ్బందులు ఎదురుకున్నారు అని అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉద్యమం సమయంలో మీడియా సిబ్బంది రైతులకు చాలా తోడుగా నిలిచినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేయూత నిద్దాం

### – జిట్టా బాలకృష్ణారెడ్డి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : కొలుపుల వివేకానంద అధ్యక్షతన భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర విద్యార్ధులు ఆదివారం సమావేశం అయినారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్ధులు మాటలాడుతు తాము చదువుకుని ఉన్నత స్దీతికి చేరుకున్న సందర్భంగా,తాము చదువుకున్న ప్రభుత్వ కళాశాలకు పూర్వ వైభవంను తీసుకురావాలని కోరారు.ఆనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి మరియు మాజీ భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పెంట నరిసింహ పాల్గోని మాటలాడుతు ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్ధులు ఉన్నత పదవులతో పాటు వివిధ వాణజ్య రంగాలలో విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి తమందరం కలసి కళాశాలలో మౌళిక వసతులతో పాటు అధునాతనమైన విద్యా విధానంను తీసుకురావాలని అన్నారు.అందుకు ప్రభుత్వంతో పాటు పూర్వ విద్యార్ధులు కూడ నడుము బిగించాలని కోరారు.కొలుపుల వివేకానంద స్వాగత ఉపన్యాసం చేసారు.ఈ కార్యక్రమములో గోమారి సుధాకర్‌రెడ్డి,అతికం లక్ష్మి నారాయణ, జైని రవిందర్,హమీద్ పాషా,కుక్కదూగ సోమయ్య,చింతల కిష్టయ్య, ఎండి హైమద్,పిసరి లింగారెడ్డి,సాదు విజయ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

### కాంగ్రెస్ అధికారంలో రావడానికి

# ఉద్యమకారుల పాత్ర కీలకము

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభకు ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఉద్యమకాలను గుర్తించడంలో కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం న్యాయమైన కోరికలేనని ఆయన అన్నారు ఏది ఏమైనప్పటికీ ఉద్యమకారులకు.కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు ఉద్యమకారుల పోరాటంతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల కాలంలో దొరల పాలన కొనసాగిందని ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు ఈ



కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉద్యమకార్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జ్యోతి రెడ్డి గుండేటి ఐలయ్య పబ్బు ఉపేందర్ బోస్ ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీ కుందారపు యశోదమ్మ కొమురయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు మారగొని శ్రీనివాస్ గౌడ్ బొడిగె సుదర్శన్ అబ్దుల్ రావుఫ్ చిలుగురి సత్తిరెడ్డి గంధమల్ల మల్లమ్మ కొండూరు నీలమ్మ జోగు అంజయ్య కదిరి స్వామి మల్లం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ట్రినీటి విద్యాలయంలో రామాయణ ప్రదర్శన



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో అయోధ్యలో జరగబోయే రామాలయంలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ట చేసే సందర్భంగా స్కూల్లో విద్యార్థులందరికీ రామాయణం గురించి విద్యార్థులచే ప్రదర్శన చేయించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రామాయణము పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జని మంజుల ఆధ్వర్యంలో విద్యార్థులు నాట్య ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ ప్రదర్శనలో రాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, శబరి వేషధారణలను విద్యార్థుల చేత వేయించి రామాయణమును విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నాటక ప్రదర్శనను విద్యార్థులు ప్రదర్శించి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ట్రినిటీ స్కూల్ చైర్మన్, ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేవీపీ కృష్ణారావు మాట్లాడుతూ రామాయణ పౌరాణిక ప్రదర్శనను నిర్వహించడం వల్ల విద్యార్థులలో భక్తి భావం పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణరావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్

హాలియా, మేజర్‌న్యూస్ : పెద్దవూర మండల కేంద్రం శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్లో తెల్లగొర్ల వీరయ్య యాదవ్ – రాజేశ్వరిల కుమారులు చి”గణేష్, సాత్విక్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియేజకవర్గం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు యాదవ్, బట్టుగూడెం ఎంపిటిసి, కోట అంజి, ఇసురాజు సైదుల్ యాదవ్, కొండల్ యాదవ్, మన్నెం కోటి, రావుల రాము, శేఖర్ గౌడ్, మోకారాల అంజి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి ఆలయంలో సర్వేషా మేకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చుకులు. సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆదివారం సెలవు రోజు కావటంతో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రికి తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయ పరిసరాలలో సందడి నెలకొంది. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న హైకోర్టు జడ్జి త్రిపుర టి.అమర్ నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

### ఆలయంలో క్యూలైన్లలో ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం.46,63,688.



# సొంత ఖర్చులతో సీసీ కెమేరాలు ఏర్పాటు

## వార్డు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి సయ్యద్ బాబా అభినందనీయుడు

## ఒక్క సీసీ కెమేరా వంద మంది పోలీసులతో సమానం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్







కోదాడ, మేజర్‌న్యూస్ : సొంత ఖర్చులతో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసిన వార్డు కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి సయ్యద్ బాబా అభినందనీయుడని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.ఆదివారం కోదాడ పట్టణం లోని 25వ వార్డు లో సుమారు రెండు లక్షలరూ.లతో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సయ్యద్ బాబా ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.నేరాలను పసిగట్టేందుకు సీసీ కెమేరాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు.ఉన్నత ఉద్యోగం వదిలి ప్రజా సేవా కోసం రాజకీయాల్లో కి వచ్చి ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సయ్యద్ బాబా అభినందనీయులన్నారు.ఈ సంధర్బంగా బాబా ఆధ్వర్యం లో స్థానిక వార్డు వాసులు ఎమ్మేల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, నాయకులు యర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరావు,మధార్ సాహేబ్,పెండెం వెంకటేశ్వర్లు,స్వామినాయక్,వార్డునాయకులు వేలాద్రి,నాగేశ్వరావు,పుల్లారావు,యాదగిరి,ఆయ్యగారు సుబ్బు, ఆదిత్య పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల 1985.88 బ్యాచ్ బీఎస్సీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అప్పటి అధ్యాపకులు శ్రీ రామకవచం వెంకటేశ్వర్లు, భరతారావు, జోసెఫ్, కుట్టి సత్యనారాయణ, శర్మ, విజయ్ కుమార్, పద్మావతి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పాండురంగారావు, నారాయణరెడ్డిలను సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఎస్ ఎస్ రావు, రాజారాం, మారుతి, యాకుబ్,జానకి, కరుణ, రాజశ్రీ, శైలజ, రజిని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో

# క్రికెట్ క్రీడాకారులకు అన్నదానం



బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామానికి చెందిన యువకులు ఏకమై ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెట్‌ను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సీసన్ 5 ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతుండగా ఆదివారం తమ వంతు సహాయంగా క్రీడాకారులకు పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పింగల్ అన్నసేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్ మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే క్రీడల వలన యువతలో క్రీడాస్ఫూర్తితో పాటు ఐక్యమత్యాన్ని,స్నేహభావాన్ని పెంపొందించి భవిష్యత్తులో గెలుపోటములను సమానంగా స్వీకరించి వారి ఉన్నత లక్ష్యాలను చేరడానికి దోహదపడుతుందని తెలిపారు.అనంతరం క్రీడల్లో గెలుపొందిన టీమ్‌కు,మంచి ప్రదర్శన ఇచ్చిన క్రీడకారునికి మ్యాన్ ఆప్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో పింగల్ అన్నసేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,ఉపాధ్యక్షులు తుమ్మల న రసింహ రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎలుగల నరేందర్, వెంకటేష్,మహేష్ గౌడ్,సుమన్ రెడ్డి, టంగుటూరి భరత్, పోతనగారి శివ, టంగుటూరి గణేష్,టంగుటూరి శివ, సురేష్, విజయ్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మహేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన

# భూ నిర్వహాసితులకు సరైన పరిహారం అందించాలి

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## - ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూ నిర్వహాసితులకు సరైన పరిహారం అందించాలి అని మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గంలోని ఇరిగేషన్ పైన యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూసి పరివాహ ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి కాలువ, బునాదిగాని కాలువ, పిలాయిపల్లి కాలువల సమస్యలు వాటి పరిష్కార మార్గాలపైన సుదీర్ఘంగా చర్చ జరిపారు. నల్గొండ జిల్లా పరిధిలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టులు అయిన శివన్నగూడెం(చర్లగూడెం), కిష్ట రాంపల్లి (లక్ష్మణపురం) ప్రాజెక్టుల పనులు ఎలా ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వహసితులకు సరైన పరిహారం అందిందా ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్నాయని తెలుసుకున్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించిన విషయాలపై సమగ్రంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చావా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం చావ పౌండేషన్ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాం దాపురం గ్రామంలో చావా ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించిన పల్లె పల్లెకు వైద్యం అనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్నతమైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, ఈ లాంటి ఉచిత వైద్య శిబిరాలను ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి, స్థానిక సర్పంచి సాగర్ రెడ్డి, కుసంగి రాములు, వైద్యులు రాజ్ కుమార్, ఆశ్లేష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆర్య వైశ్యుల సన్మానం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఆదివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవై శ్యులు అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఇంటర్నెట్ కేంద్రం ప్రారంభం మండలంలోని కొలనుపాకలో ఆదివారం నూ తనంగా ఏర్పాటు చేసిన శ్రీ సీతారామ ఇంటర్నెట్ కేంద్రం ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి గంధమల్ల అశోక్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఇమ్రాన్, విజేందర్ రెడ్డి, నాయకులు, ఇంటర్నెట్ యాజమాన్య ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం వీరస్వామిని సన్మానిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ యువజన నాయకులు

గుండాల, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుండాల మండల పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరాస్వామి ఎన్నికైనందున బహుళ విద్యార్థి సంఘాల నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా సన్మానించినట్లు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీకి కృతజ్ఞత తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకానికి బాధ్యతగా స్వీకరించి ప్రజలలో రాజకీయ, చైతన్యం కలిగించి బిఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

శ్రీ ఆర్కే హస్పటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 104వ ఉచిత వైద్య శిబిరం

## – డా॥రాజ్ కుమార్





భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి లాభార్జనే ధ్యేయం లేకుండ మానవాత వాదంతో ప్రముఖ డాక్టర్ రాజ్ కుమార్ పర్యవేక్షనలో నిర్మించి,ప్రజలకు 24గంటలు సేవలు అందుబాటులో నిర్వహించబడుతున్న ఆసుపత్రి "శ్రీ ఆర్కే ఆసుపత్రి".నేటి కాలంలో ప్రవేటు ఆసుపత్రులు దండిగా ఫీజులు తీసుకుంటున్న ఈ రోజులలో తాను సంపాదించిన కొంతలో కొంత పేదలకు సేవ చేయాలన్న మంచి మనస్సుతో ముందుకు వచ్చి జిల్లాలో అనేక గ్రామాలలో ఉచిత శిభిరాలను నిర్వహిస్తు,ఆదివారం 104వ ఉచిత వైద్య శిబిరంను నిర్వహించినారు.ఈ సందర్బంగా అ 104వ ఉచిత వైద్య శిబిరంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే కుంభం మాటలాడుతు గ్రామాలలో ఇటు వంటి ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ రాజ్‌కుమార్ అభినందించారు.ఇలాంటి వైద్య శిబిరాలతో గ్రామాలలో ప్రజలకు వైద్యం పట్ల పూర్తి అవగహన ఏర్పాడుతుందని,రోగాల పట్ల ప్రజలు అప్రమత్తగా ఉంటారని తెల్పారు.ఇలాంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆనంతరం డాక్టర్లు గ్రామములోని ప్రజలను పరిక్షించి పలు జబ్బులకు ఉచితంగా మందులను కూడ పంపిని చేసారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ తేష్,జడ్‌పిటిసి వాకిటి పద్మం అనంతరెడ్డి,నూతి రమేష్,ఎంపీపీ మోటే నరసింహ,కోసంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి డివిజన్‌లో బంజారా భవన్ నిర్మించాలి

## బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ, మేజర్ న్యూస్ : ప్రతి డివిజన్‌లో బంజారా భవన్ నిర్మించాలని బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బావా సింగ్, రఘు నాయక్ అన్నారు. సంఘం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. పలు రంగాల్లో అవార్డులు పొందిన గిరిజన నాయకులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సైదా నాయక్, ఎస్సై హనుమాన్ నాయక్, నందలాల్, మోతీలాల్, వెంకటేశ్వర్లు, భూక్యా రవి నాయక్, సక్రు నాయక్, చందూలాల్, రూపా నాయక్, రవి కుమార్, రాగ్యా నాయక్, సక్రు నాయక్, బాబు నాయక్, సైదా నాయక్, రాంప్రసాద్, పవన్ రాథోడ్, అమర్ సింగ్, మణిరాం పాల్గొన్నారు.



# క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

## క్రీడాకారులు గ్రామానికి పేరు తేవాలి

## సీనియర్ నాయకులు మాచర్ల శ్రీశైలం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : క్రీడాకారులు గ్రామానికి, రాష్ట్రానికి పేరు తేవాలని చాకలి శేరిపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల. శ్రీశైలం అన్నారు. ఆదివారం చాకలి శేరిపెల్లి గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు మూడు జట్లకు, సుమారు 27 మందికి జెర్సీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోల్లగొని మల్లమ్మ జంగయ్య గౌడ్, అంబేద్కర్ యూత్, ఫ్రెండ్స్ యూత్, అక్షర యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# చింతపల్లి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కలపల్లి, గొల్లపల్లి, రాయిని గూడెం, తీదేడు దెన్య తండాలో గ్రామంలో సీసీ రోడ్డు, అంగన్వాడీ కేంద్రానికి గ్రామపంచాయతీ కార్యాలయాలకు, పల్లె దవాఖాన భవనాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు. భవాని–పవన్ కుమార్, జడ్పీటీసీ కంకణాల ప్రవీణ–వెంకట్ రెడ్డి వైస్ ఎంపీపీ యాదగిరి గౌడ్. స్థానిక సర్పంచులు సత్తెమ్మ, కాయితి. జితేందర్ రెడ్డి, కలమ్మ–విజయ్ కుమార్. ఎంపీటీసీలు శ్వేతా–శ్రీశైలం, పొగాకు శ్రీశైలం, పిఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య. ఉప సర్పంచ్ శోభారాణి. సీడీపీఓ లావణ్య. ఎంపీడీఓ రాజు.మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, నర్సింహ, కాంగ్రెస్ నేతలు.గోవర్ధన్. వెంకట్ నర్సింహ రెడ్డి, వెంకటయ్య గౌడ్. దాసరి శ్రీనివాస్ యాదవ్. నర్సిరెడ్డి, గిరి, యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, ఎంపీడీఓ రాజు, పంచాయతీ రాజ్ డిఇ జీవన్ ఫుల్సింగ్ నాయక్, అజార్, రవీందర్ గౌడ్, యేసు, అజార్, ప్రసాద్, అశోక్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి శ్రీరాముడు జెండా

## ప్రమిదలు, క్యాలెండర్, బాబా ప్రసాదం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జనవరి 22 అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి శ్రీరాముడి జెండా, ప్రమిదలు ,క్యాలెండర్, బాబా ప్రసాదం సాయి సన్నిధి నుండి పంపిణీ చేస్తున్నట్లు శ్రీ సాయి సన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి .ధనంజయ గుప్తా తెలిపారు. 22వ తారీకు ప్రతి ఇంటిపైన జెండా కట్టి, సాయంత్రం దీపాలు వెలిగించి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీర్వాదం తీసుకుందామని ఆయన అన్నారు.

# అంగన్వాడి టీచర్ వసంత మృతి బాధాకరం

## ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామానికి చెందిన వైద్యుల వసంత (అంగన్వాడి టీచర్) అకాల మరణం బాధాకరమని శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం ఎం.మల్లేపల్లి గ్రామం లోనీ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ఆకస్మిక మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధైర్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, సంజీవరెడ్డి ,,ఎరుకల వెంకటయ్య,, రవీందర్ గౌడ్,, యాదయ్య గౌడ్, ఫ్గందు. శ్రీనివాస్, మహ్మద్ .నజీర్ ,షఫీ, పర్వతాలు, మహమ్మద్ .అజార్, వహీద్, ఇమ్రాన్, అన్వర్, పాలకుర్ల. రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ పాదుకలు తయారు చేసినందుకు సన్మానాలు, పురస్కారాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : అయోధ్య రామ మందిరమునకు చింతపల్లి మండల పరిధిలోని అంగడి కుర్మపల్లి గ్రామానికి చెందిన హస్మత్‌పేట వాస్తవ్యులు పిట్టంపల్లి. రామలింగాచారి శ్రీ రామపాదుకలు తయారు చేసినందుకుగాను తెలంగాణ విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘం తరపు నుంచి అమర శిల్పి జక్కనాచార్య, విశ్వశిల్పి రామప్ప పురస్కారాల ప్రధానం మాజీ శాసన సభాధిపతి ఎమ్మెల్సీ మధుసూదనాచారి, వేములవాడ మదన్మోహన్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులతో పురస్కార ప్రధానోత్సవం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రామలింగాచారి తన గురువు రాగి వీర బ్రహ్మాచారికి మిత్రులు ముంజంపల్లి సోమ బ్రహ్మ చారికి సోమ శతకం, విశ్వకర్మ వ్రతకల్పం గ్రంథాలను రచించినందుకుగాను సన్మానం చేయడం జరిగినది. ఇట్టి పాదాల తయారీలో కుర్మపల్లి గ్రామానికి చెందినవారు బంగారు తాపడం ముంజంపల్లి మోహనా చారి మరియు తయారిలో ఆరుగురు బృందం పనిచేయడం వారి అదృష్టంగా భావిస్తున్నారు. 500 ఏండ్ల కల నెరవేరినందుకు ఆ శ్రీమన్నారాయణ రాముల వారికి పాదాభివందనాలు తెలుపుతున్నట్లు ముజంపల్లి సోమ వీర బ్రహ్మాచారి మరియు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్. బాలునాయక్ అన్నారు. మండలంలోని తక్కళ్ళపల్లి, గొల్లపల్లి, రాయనిగూడెం, తీదేడు, దేన్య తండా గ్రామాలలో సి సి. రోడ్ల నిర్మాణపనులకు శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాలలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి. భవాని పవన్ కుమార్, జడ్పిటిసి సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, సర్పంచులు దార్ల విశ్వనాథం రాటకొండ. రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ముద్ధం. సత్యమ్మ, కళమ్మ, ఎంపి టి సి. కుంభం. శ్వేత శ్రీశైలం గౌడ్,డిసిసి ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ రవి, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, ముద్దం రవీందర్ గౌడ్, కేశగోని రవీందర్ గౌడ్, బి. ఆర్ ఎస్.రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపి సుధీర్ బాబుని కలిసి అభినందలు తెలిపిన మార్కండేయులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొత్తగా బాధ్యతలు చేపట్టిన రాచకొండ సిపి శ్రీ సుధీర్ బాబుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించిన వృక్ష జీవి డాక్టర్ మార్కండేయులు. ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ సిపి సుధీర్ బాబుని కలిసి పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రజారక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ పైన కూడా దృష్టి పెట్టాలని అప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వారికి తెలిపారు. ఈ విషయమై స్పందించిన సిపి సుధీర్ బాబు రానున్న రోజుల్లో గ్రీన్ గ్లోబలైజేషన్ మీద వృక్షజీవి చేస్తున్న పోరాటంలో తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు.

# నేడు బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వేడుకలను ఊరూరా జరుపుకుందాం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట వేడుకలను పల్లెలలో వైభవోపేతంగా జరుపుకుందామని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 560 ఏళ్ల చరిత్రను తిరగరాస్తు, 75 ఏళ్ల స్వతంత్ర భారతావని గుండెలు పరవశించేలా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా నేడు అయోధ్యలో నిర్వహిస్తున్న బాల రాముడి ప్రాణ ప్రతిష్ట అపురూపఘట్టం ఆనందభరి తమన్నారు. పల్లెపల్లెన దేవాలయాల్లో ఈ యొక్క కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రజలు ఉపక్రమించాలని, దేవాలయాలను అలంకరించి, ప్రత్యేక పూజలు జరపాలని, రామనామము నినాదాలతో నినాదాలతో, భజనలు, కోలాట ప్రదర్శనలతో భక్తులు తన్మయత్వం పొందాలన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, మతోన్మాద విధానాల పై ఫిబ్రవరి -16

## అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి


## కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, మతోన్మాద విధానాలపై ఫిబ్రవరి -16న జరిగే అఖిల భారత నిరసన కార్యక్రమాలను, పారిశ్రామిక కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం, సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సొములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ కార్పొరేట్ కంపెనీ అధిపతులకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టారని ఆయన విమర్శించారు. స్వతంత్రానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఆయన అన్నారు. దేశ రైతాంగానికి నష్టం చేసే నూతన వ్యవసాయ బిల్లులను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని. కల్లూరి మల్లేశం అన్నారు. ప్రతి పౌరుడు ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఈనెల 22న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఫిబ్రవరి 16న అన్ని మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు



నిర్వహించడం జరుగుతుందని, పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు సమ్మె జరుగుతుందని, కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఐక్యవేదిక, అఖిల భారత కిసాన్ సభలు సంయుక్తంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, కల్లూరి మల్లేశం అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ గొర్గె సోములు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, హమాలి సంఘం మండల అధ్యక్షులు దండిగ అంజయ్య, బజార్ హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య నాయకులు లక్ష్మణ్, సైదులు, ఎల్లయ్య, అలివేలు వజ్రమ్మ, కే.బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రామ కార్యంలో భాగంగా దేవాలయం శుద్ధి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామ కార్యంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీజీ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట పాత బస్టాండ్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయాలయం శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, సిందం లింగయ్య, మామిళ్ళపల్లి ధీరజ్, సుర్వి హరిబాబు కామిశెట్టి, కిషన్, కామిశెట్టి రాంబాబు,లవణం సాయి, గంగాపురం భూపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి 5వ వార్షిక మహోత్సవాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి 5వ వార్షిక మహోత్సవాలు ఈనేల 23-24 తేదిలో నిర్వహిస్తున్నట్లు, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నిరిహాకులు, బెక్కం అనిల్ స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 తేదిన గణపతి పూజ, గౌరీ పూజ, ప్రధాన హెూమములు, 24 తేదిన ఉదయం అష్టద్వికలకుల బలి హరణ,11:30 నిమిషాలకు శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అగ్ని గుండ ప్రవేశం, వేద అశ్వర చవనం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,బెక్కం నిఖిల్ స్వామి తెలిపారు. ఈ వార్షికోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వచనాలు పొందాలని, ఆయన అన్నారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు

# డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదివారం రామన్నపేట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్, మండల అధ్యక్షులు నోముల శంకర్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండి ఇమామ్, నక్క శంకరయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు. వలిగొండలో జరిగిన కృతజ్ఞత సభలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్.కే.చాంద్, నోముల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిజమైన ఉద్యమకారులను గుర్తించి 250 చదరపు గజాల స్థలం, 25వేల రూపాయల పింఛన్ ఇవ్వవలని అన్నారు. తక్షణమే ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి 10 లక్షల ఆరోగ్య బీమా సదుపాయం



కల్పిస్తూ ఉద్యమకారులు చనిపోయిన వారికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వవలని, ఎస్ కే చాంద్, నోముల శంకర్ కోరినారు.

# జిల్లా పెరిక కుల సంఘం 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జిల్లా పెరిక కుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోట సుధాకర్, ఉపాధ్యక్షులు కోట విజయ వెంకన్న, సహయ కార్యదర్శి గోదాసు సుగ్రీవులు, కార్యవర్గ సభ్యులు బుర్రి రవీందర్, గోదాసు అంజయ్య, గ్రేటర్ హైదరాబాద్ సంఘం నాయకులు గోదాసు గోపాల్, రామన్నపేట పట్టణ పెరిక కుల అధ్యక్షులు లెంకల ప్రవీణ్, కార్యదర్శి ఉప్పల ప్రబాకర్, కోశాధికారి ఉగ్గే రాజేష్, కార్యవర్గం కుల పెద్దలు కుల బంధువులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేత

## కునూరు సాయి కూమార్ గౌడ్

## ప్రముఖ పారిశ్రామికవేత్త



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి పొట్ట బత్తిని సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయికుమార్ గౌడ్ సత్తమ్మ మృత దేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సభ్యులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోగు పద్మ సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కునూరు నరేష్ గౌడ్ జెల్లా శ్రీనివాస్, రచ్చ ఆనంద్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలంలోని గొల్నెపల్లి 1998వ సం॥ 7వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు శివగల్ల నర్సింహ్మా, సి.హెచ్. రూపస్ కుమార్ ఉపాధ్యాయులను 26 సంవత్సరాల తరువాత విద్యార్థిని విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమేష్, అజయ్‌కుమార్, శరత్‌బాబు, లింగస్వామి, శ్రీలత, దేవకమ్మ, శైలజ, నాగమణి, మహేశ్వరి తదితర పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు.

# నల్లగొండ ఎంపి టికెట్ చాడ కిషన్ రెడ్డికివ్వడం సముచితం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చాడ కిషన్ రెడ్డిది ప్రత్యేక ప్రస్థానం. మలిదశ ఉద్యమ కెరటంగా నిలిచిన చాడ కిషన్ రెడ్డి తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ముందుకు సాగాడు. నాటి నాగార్జునసాగర్ ఆయకట్టు ఉద్యమ చరిత్రపుటల్లో నిలిచాడు. అలనాటి పోరాట స్ఫూర్తితో తెలంగాణ జెండా సాక్షిగా ఎన్ని త్యాగాలకైనా వెనుకాడకుండా ముందుకు సాగుతూ తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావం అయ్యే వరకూ పోరాడాలని కంకణబద్ధుడయ్యాడు. ప్రదానంగా మలిదశ ఉద్యమంలో 2002లోనే ఉపాధ్యాయ అంతర్ జిల్లా బదిలీలకు వ్యతిరేకంగా, 610 జీ.ఓ అమలు చేయాలని కే.సి.ఆర్. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి బస్ బర్నింగ్ కేసును ఎదుర్కొన్న ఘనత యువ నాయకుడు చాడా కిషన్ రెడ్డిదే. తదనంతరం మొట్టమొదట తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా సాగర్ ఎడమ కాల్వ నీటి కోసం కే.సి.ఆర్ కోదాడ నుంచి హాలియా వరకు చేపట్టిన పాదయాత్రలో కదం కదం కలిపిన ఉద్యమ నాయ కుడు కిషన్ రెడ్డి. నాడు ప్రాజెక్టులో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని జరిగినటువంటి సాగర్ డ్యాం ముట్టడిలో సైతం ముందువరుసలో నిలిచాడు కిషన్ రెడ్డి. కేసీఆర్ పాదయాత్రలో చాడ కిషన్ రెడ్డి అణువణువున పాల్గొని ఆయకట్టు ప్రాంత రైతాంగ సమస్యలపై గళమెత్తి వారికి సుపరిచితుడుగా నిలిచాడు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా కొనసాగుతూ అధినేత అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న నికార్సైన చాడ కిషన్ రెడ్డి లాంటి ఉద్యమకారులకు ఈ వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో నల్లగొండ అభ్యర్థిగా అవకాశం ఇస్తే గెలుపు సునాయాసమవు తుందన్న భావన పార్టీ క్యాడర్‌లో వెలువడుతుంది. చాడా కిషన్ రెడ్డి లాంటి పార్టీ విదేయుడిని ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లయితే నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని, అదేవిధంగా నల్లగొండ పార్లమెంటు పరిధిలోని 6 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ప్రభావం చూపే అవకాశం మెండుగా ఉంటుందనే చర్చ సర్వత్రా కొనసాగు తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడా కృష్ణ రెడ్డికి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే మంచి ఫలితాలు ఆశించవచ్చున్న అభిప్రాయం ఉమ్మడి నల్లగొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతుంది.

# భువనగిరి పార్లమెంట్

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షుడు స్వామీ అనారోగ్యం కారణంగా మరణించారు అని తెలిసిన వెంటనే వచ్చి అంతిమ సంస్కరణ కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపిన భువనగిరి విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్.

**మునుగోడు మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బిసి బాలికల గురుకుల విద్యాలయంలో**

# అమలుకు నోచుకోని సమాచార హక్కు చట్టం 2005

- సంక్షేమ హాస్టల్‌లో కానరాని సమాచార హక్కు చట్టం బోర్డు
- సమాచార హక్కు బోర్డ్ ప్రదర్శించుటలో పూర్తిగా విఫలమైన అధికారులు
- సెక్షన్4(1)బి అమలు చేయుటలో అధికారుల అలసత్వం
- గురుకుల పాఠశాల ప్రారంభించి దాదాపు 2 సంవత్సరాల కావస్తున్నా నేటికీ అమలులో లేని బోర్డు

మునుగోడు, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం పొందడం ప్రజలందరూ హక్కు. ప్రభుత్వం, ప్రవేటు రంగాల్లోనే వివిధ విభాగాల్లో జరిగిన, జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేయడం, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడడం, తద్వారా ప్రజలకు మేలు కలిగేలా చూడడం, అవినీతిరహిత పారదర్శక పాలన కోసం నడుం బిగించేదే సమాచార హక్కు చట్టం 2005. కానీ మండల స్థాయిలో దీనిని అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం సమాచార హక్కు చట్టం బోర్డులను కార్యాలయం ముందు పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బిసి గురుకుల బాలికల పాఠశాల మునుగోడు మండల కేంద్రంలో ప్రారంభించి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ గురుకుల పాఠశాలలో సమాచార హక్కు బోర్డు పెట్టకుండ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనీ స్థానిక వాసులు వాపోతున్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టం 2005 అమలుకు నోచుకోకుండా పూర్తిగా నిర్వీర్యం అవుతుంది అని అపవాదం బలంగా వినిపిస్తున్నది.దీంతో సమాచార హక్కు చట్టం 2005 చట్టానికి ప్రభుత్వ అధికారులు తూట్లు పొడస్తున్నరనే విమర్శలూ వస్తున్నాయి. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం 2005ను సమర్థవంతంగా అమలు చేయాలని చట్టం చెబుతున్న దానికి విరుద్ధంగా చట్టాలను గౌరవించకుండా సంక్షేమ హాస్టల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు నుండి ప్రజలు సమాచారం పొందడం ప్రజలందరూ హక్కు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు పెట్టాలని బోర్డుల




నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సెక్షన్ 4(1)బి మరియు తెలుగు ప్రతులు పౌరులకు అందుబాటులో ఉంచాలని సెక్షన్ 4,26 ప్రకారంగా అవగాహన కల్పించాలి కానీ ఇది అమలుకు నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు సమాచార హక్కు చట్టం బోర్డు ప్రతి పౌరునికి తెలిసేలా తెలుగులో అప్పిలేట్ అధికారుల పేర్లు, హోదా, మొబైల్ నెంబర్లు తప్పనిసరిగా ఉండేలా ఉండాలి కానీ ఆ బాధ్యత చూడవలసిన ప్రభుత్వ అధికారులే ఈ అలసత్వం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సమాచార హక్కు చట్టం 2005 ను సమర్థవంతంగా అమలు చేయాలని సమాచార హక్కు చట్టం కమిషనర్లు, కేంద్ర ,రాష్ట్ర పౌర సమాచార అధికారులు స్పందించి మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో సమాచార హక్కు చట్టం పకడ్బంధంగా అమలు జరిగేలా విధంగా చూడాలని సమాచార కోరే పౌరులు కోరుకుంటున్నారు.

# కామ్రేడ్ వీఐ లెనిన్ శతవర్ధంతిలో పాల్గొన్న పల్ల నరసింహారెడ్డి

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చిన అక్టోబర్ విప్లవ సారది.కార్మిక, కర్షక మైత్రితతో కార్మిక రాజ్యస్థాపన సాకారం చేసిన మహానీయుడు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు అమరజీవి కామ్రేడ్ వి.ఐ లెనిన్ అన్నారు. శత(100)వర్ధంతి సందర్భంగా సిపిఐ దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, ఎండి మైనోద్దీన్, నూనె రామస్వామి, ఉప్పునుంతల వెంకటయ్య వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి, సర్పంచ్ కిన్నెర యాదయ్య, నాయకులు నీల వెంకటయ్య, తోటపల్లి నాగేష్, అలమోని మల్లయ్య, కిన్నెర బారిములు, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం పరిధిలోని మదారిగూడెం గ్రామం మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదురి వెంకట్ రెడ్డి సతీమణి నాగలక్ష్మి ఇటీవల మరణించటం వలన నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందారపు సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్ము సైదులు, ఆవుల వెంకటయ్య, ఆవుల సైదులు, మైనారిటీ నాయకుడు జాని, ఆవుల శ్రీను, కుందారపు యాదయ్య, తవిటి సైదులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# థర్మకోల్‌తో అయోధ్య రామమందిరం నిర్మించిన విద్యార్థి

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గనగాని అనిల్, పావని దంపతుల చిన్న కుమారుడు 6వ తరగతి విద్యార్థి గనగాని హృతిక్ గౌడ్ అయోధ్య రామ మందిరాన్ని థర్మకోల్‌తో తయారు చేసి పలువురి మన్ననలు పొందుతున్నాడు. 5వ తరగతి వరకు స్థానిక అక్షర ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదివిన హృతిక్, ప్రస్తుతం కీసర ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల్లో రామ మందిరం నిర్మాణం చేసి ప్రతిభను చాటుకున్నాడు.

